


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

30 జనవరి 2026 పేజీలు : 08 శుక్రవారం





## కోవూరు నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తా

- కోవూరు పంచాయతీని మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేసి మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి
- పట్టణంలో రూ.23 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల ప్రారంభోత్సవం
- రూ.84 లక్షలతో రెండు విలేజ్ హెల్త్ సెంటర్ల నిర్మాణం, రూ.89 లక్షలతో శిథిలావస్థకు చేరిన కోర్టు భవనాల మరమత్తులు
- రూ.50 లక్షలతో లక్షలతో పీటర్స్ కెనాల్‌పై బ్రిడ్జి నిర్మాణం చేసి దశాబ్దాల కోవూరు ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాం
- కూటమి ప్రభుత్వ పాలనలో అమలవుతున్న సూపర్ సిక్స్ పథకాలు ప్రజల జీవన ప్రమాణాలు మారుస్తున్నాయి
- ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :

కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక ఒకవైపు ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందిస్తూనే.. మరోవైపు డ్రైన్లు, సీసీ రోడ్లు, తాగునీరు లాంటి మౌలిక సదుపాయాలతో గ్రామాల రూపురేఖలు మారుస్తున్నామని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. కోవూరు పట్టణంలోని 13వ వార్డులలో రూ.18 లక్షలతో, 14 వార్డులో రూ.15 లక్షలతో సిసి రోడ్లు ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. 20 నెలలకు ముందు ఎక్కడ చూసినా గుంతల రోడ్లు, అస్తవ్యస్తమైన డ్రైనేజ్ వ్యవస్థతో ఉన్న కోవూరు పట్టణం.. నేడు అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. కూటమి వచ్చాక విపిఆర్ ఫౌండేషన్ ద్వారా “క్లీన్ కోవూరు” పేరిట డ్రైనేజ్ కాలువలలో సిల్ట్ క్లియరెన్స్ నుంచి మొదలు పెట్టి దశల వారీగా రోడ్లు, డ్రైన్లు లాంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. అభివృద్ధిలో కోవూరును అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. కోవూరు అంటే అభివృద్ధికి చిరునామా అనిపించేలా..



### ఆర్టీసీ కార్మికుల సంక్షేమమే..

## ప్రభుత్వ ధ్యేయం

**జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి**

నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :

ఆర్టీసీని నష్టాల ఊబి నుంచి బయటపడేయడమే కాకుండా, రాత్రింబవళ్లు శ్రమిస్తున్న కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి గారు స్పష్టం చేశారు. గురువారం నెల్లూరులో జరిగిన ఆర్టీసీ బోర్డు సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

**కార్మికులకు ‘నైట్ అలవెన్స్’ పునరుద్ధరణ..**

గత ప్రభుత్వం రద్దు చేసిన కీలకమైన నైట్ అలవెన్స్‌ను (రూ.150) తిరిగి పునరుద్ధరించాలని బోర్డు నిర్ణయించిందని సురేష్ రెడ్డి తెలిపారు. దీనివల్ల క్షేత్రస్థాయిలో పని చేసే డ్రైవర్లు, కండక్టర్లకు నెలకు రూ. 2,000 నుంచి రూ.5 వేల వరకు అదనపు లబ్ధి చేకూరుతుందని ఆయన వివరించారు. ప్రస్తుతం సంస్థలో సుమారు 41 వేల మంది శాశ్వత ఉద్యోగులు, 20 వేల మంది అవుట్‌సోర్సింగ్ సిబ్బంది కలిపి మొత్తం 56,800 మంది విధులు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

**రూ.1 కోటి ప్రమాద బీమా..**
**ఉద్యోగులకు కొండంత అండ..**

ఆర్టీసీ ఉద్యోగుల భద్రత కోసం

మిగతా 2

## నిధుల కోసం నుయ్యి..

మేకల కాపరితో వెలుగులోకి..



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

గుప్త నిధులుంటాయనే దురాశ కాబోలు కొద్దిరోజులుగా ఆగంతకులు సంగం కొండపై భారీ తవ్వకాలు చేపట్టారు. ఈ విషయం వెలుగుచూడడంతో సదరు వ్యక్తులు పరారయ్యారు. వివరాల మేరకు.. సంగం-కలిగిరి రహదారికి పడమర వైపున ఉన్న ప్రైవేట్ లేఅవుట్ వెనక భాగం నుంచి కొండ మీదకు చేరుకున్నారు. వెళ్లే మార్గంలో వరసగా గుర్తులు ఏర్పాటు చేసుకున్నారు. చుట్టూ రక్షణగా కర్రలతో బ్యారికేడు ఏర్పాటు చేసుకుని పూజలు చేసి ‘ఎల్’ ఆకారంలో గొయ్యి తవ్వుతున్నారు. మేకలు తోలుకెళ్లిన కేశవులు అనే వ్యక్తి వారిని చూసి ప్రశ్నించగా.. తమది నెల్లూరని, బావి తవ్వుతున్నామని చెప్పారు. మాంత్రిక వేషధారణలో ఉన్న వ్యక్తి చెట్లలోకి వెళ్లగా.. అలికిడి విని లోపల గొయ్యి తవ్వుతున్న వ్యక్తి నిచ్చెన సాయంతో బయటకు వచ్చారు. అనంతరం అక్కడి నుంచి జారుకున్నారు. సమచారం అందుకున్న ఎస్ఐ రాజేష్, గ్రామస్తులతో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. సుమారు 100 అడుగుల లోతున రాళ్లను తొలచి గొయ్యిని తవ్వడంతో విస్తుపోయారు. సమాచారాన్ని అటవీశాఖ సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లారు.

### లడ్డు విషయంలో..

## నిజం గెలిచింది

- మాజీ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి
- చంద్రబాబు అబద్ధాల కోటలు బద్ధలు.. నెయ్యి కల్తీలో జంతువుల కొవ్వు లేదని తేల్చిన సీబీఐ



2లో

## 13న అక్కంపేటకు పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

వివరాలు 2లో

# జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్లు మంజూరు

## 482 మందికి అక్రిడేషన్ల మంజూరు - జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 2026, 2027 సంవత్సరాలకు సంబంధించి అర్హత ఉన్న 482 మంది జర్నలిస్టులకు మొదటి విడతలో అక్రిడిటేషన్‌లు మంజూరు చేశామని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని శంకరన్ హాలులో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ మొదటి సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఏ ఒక్క అక్రిడిటేషన్ దరఖాస్తును కూడా రిజెక్ట్ చేయలేదని, నిబంధనల మేరకు అర్హులందరికీ అక్రిడిటేషన్ మంజూరు చేశామని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా జిల్లాలో అర్హత ఉన్న వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలకు చెందిన 482 మంది జర్నలిస్టులకు, అఫీషియల్ మీడియాకు చెందిన 12 మందికి మొదటి విడతలో అక్రిడిటేషన్‌లు మంజూరు చేశామన్నారు. అక్రిడిటేషన్ మంజూరు కానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత తెలిపే డాక్యుమెంట్లను సంబంధిత వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేసి ఆ కాపీలను సమాచార పౌర సంబంధాల శాఖ, నెల్లూరు జిల్లా కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుందని, అటువంటి వారిని తదుపరి సమావేశంలో అర్హత ఉన్న వారికి అక్రిడిటేషన్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటి కన్వీనర్, డిఐపీఆర్వో పి.వేణుగోపాల్ రెడ్డి, సభ్యులు వెంకటసుబ్బయ్య, భువనేశ్వర్, మల్లికార్జున, శ్రీనివాసులు, కోటేశ్వరరావు, రవి, నాగరాజు, రాజారావు, అమర్ నారాయణ, రమేష్‌బాబు, శ్రీధర్ రెడ్డి, మాల్యాద్రి, కార్మిక శాఖ సహాయ కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రజా రవాణా అధికారి షమీమ్ పాల్గొన్నారు.

## కోవూరు నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తా

*(మొదటి పేజీ తరువాయి)*

కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 20 నెలల్లో వివిధ అభివృద్ధి పథకాలకు సంబంధించిన 1 కోటి 76 లక్షల రూపాయలతో సిసి రోడ్లు నిర్మించుకున్నామన్నారు. డ్రైన్లు, తాగునీటి అవసరాల కోసం 1 కోటి 8 లక్షలు వెచ్చించామన్నారు. దశాబ్దాల తరబడి కోవూరు వాసులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను పీటర్స్ కెనాల్‌పై రూ.50 లక్షలతో బ్రిడ్జ్ నిర్మించి పరిష్కారించిన విషయాన్ని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసారు. రూ.84 లక్షలతో రెండు విలేజ్ హెల్త్ సెంటర్లు, రూ.89 లక్షలతో శిథిలావస్థకు చేరిన కోర్టు భవనాల మరమత్తులు.. ఇలా ఒక్క కోవూరులోనే దాదాపు రూ.6 కోట్ల 50 లక్షలతో చేసిన అభివృద్ధి పనులను ఆమె ప్రస్తావించారు. మరో రూ.58 లక్షలతో కోవూరు చెరువుకట్ట అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా అర్హత పొందేందుకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించి కోవూరు పట్టణాన్ని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసి జిల్లాలోనే ఒక మోడల్ టౌన్‌గా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానన్నారు. గత ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘ నిధులను పక్కదారి పట్టించి దుర్వినియోగం చేస్తే.. ముఖ్యమంత్రి చంద్రబాబు 15వ ఆర్థిక సంఘానికి చెందిన ప్రతి రూపాయి అభివృద్ధికి వెచ్చిస్తున్నారన్నారు. సీనియర్ నాయకుల సలహాలు, సూచలను తీసుకొని కోవూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరి రెడ్డి, పెన్న డెల్టా చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, జొన్నవాడ ఆలయ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, సర్పంచ్ యాకసిరి విజయమ్మ, ఎంపీపీ తుమ్మల పార్వతి, మండల అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఇంతమల్లారెడ్డి, యాకసిరి వెంకట రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# లడ్డు విషయంలో నిజం గెలిచింది

- మాజీ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి
- చంద్రబాబు అబద్ధాల కోటలు బద్ధలు.. నెయ్యి కల్తీలో జంతువుల కొవ్వు లేదని తేల్చిన సీబీఐ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** తిరుమల లడ్డు ప్రసాదంపై గత కొంతకాలంగా జరుగుతున్న అసత్య ప్రచారాలు, ఆధార రహిత ఆరోపణలన్నీ అబద్ధాలని సీబీఐ నివేదిక ద్వారా తేటతెల్లమైన నేపథ్యంలో.. సత్యం గెలిచినందుకు కృతజ్ఞతగా మాగుంట లేఔట్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో నెల్లూరు రూరల్ ఇంచార్జ్ ఆనం విజయ్ కుమార్ రెడ్డి, నగర కార్పొరేటర్లు, పార్టీ ముఖ్య నాయకులు, భక్తులతో కలిసి మాజీ మంత్రి, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి ప్రతిష్ఠను భంగపరిచేలా జరిగిన కుట్రలు వీడి, భక్తుల మనోభావాలను దైవమే కాపాడారన్న భావనతో పూజలు నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వరస్వామి గుడిలో చంద్రబాబు మనసు మారాలని 101 టెంకాయలను వైయస్సార్సిపి నాయకులు, కార్యకర్తలు కొట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మకమైన ఎన్డీఆర్ఐ కర్నాల్ నివేదిక ప్రకారం, టీటీడీ పంపిన నెయ్యి నమూనాల్లో ఎక్కడా పంది కొవ్వు లేదా ఇతర జంతువుల కొవ్వు ఆనవాళ్లు కనిపించలేదన్నారు. అధర్మాన్ని అణచి, భక్తుల నమ్మకాన్ని కాపాడిన ఆ ఏడుకొండల స్వామి సాక్షిగా నిజం నిలకడ మీద తెలిసిందన్నారు. లడ్డు ప్రసాదంపై జరిగినవన్నీ అసత్య ప్రచారాలేనని సీబీఐ నివేదికతో తేలిపోయిందన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇద్దరూ కేవలం రాజకీయ లబ్ధి కోసం కోట్లాది మంది భక్తుల మనోభావాలతో ఆడుకున్నారన్నారు. శ్రీవారి పవిత్రతను తాకట్టు పెట్టి చంద్రబాబు నాయుడు అల్లిన అబద్ధాల కోటలు ఒక్కొక్కటిగా కూలిపోతున్నాయన్నారు. సాక్షాత్తు ఆ శ్రీనివాసుడే అబద్ధపు ప్రచారాల నుండి భక్తుల నమ్మకాన్ని కాపాడారన్నారు. గత ప్రభుత్వంపై కావాలనే బురదజల్లారని, ఇప్పుడు నివేదికలతో నిజం బట్టబయలైందన్నారు. పవిత్రమైన లడ్డుపై లేనిపోని అనుమానాలు రేకెత్తించి భక్తులను ఆందోళనకు గురిచేసి వారి మనోభావాలను దెబ్బతీశారన్నారు. లడ్డులో పంది కొవ్వు ఉందంటూ చేసిన ఆరోపణలు అబద్ధమని సీబీఐ దర్యాప్తులో తేలిపోయింది.. పవన్ కళ్యాణ్ దీనికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. లేని తప్పును ఉన్నట్టుగా చూపి భక్తులను తప్పుదోవ పట్టించిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు దేనికి ప్రాయశ్చిత్తం చేసుకుంటారన్నారు. సనాతన ధర్మం పేరుతో పవన్ కళ్యాణ్ చేసినవి కేవలం రాజకీయ డ్రామాలేనని నివేదికలతో స్పష్టమైందన్నారు. పవిత్రమైన ప్రసాదాన్ని వివాదాల్లోకి లాగి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల మనోభావాలను దెబ్బతీశారన్నారు. నోటికి వచ్చినట్లు మాట్లాడి.. ప్రజల్లో అనుమానాలు రేకెత్తించిన పవన్ కళ్యాణ్, ఇప్పుడు సీబీఐ నివేదికపై ఎందుకు మౌనంగా ఉన్నారన్నారు. అబద్ధపు ప్రచారంతో వెంకన్న ప్రతిష్టను మంటగలిపే ప్రయత్నం చేసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ వెంటనే భక్తులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మీరు ఎన్ని కుట్రలు చేసినా.. ఆ దైవమే నిజానిజాలను బయటపెట్టారన్నారు.

చివరికి చంద్రబాబు సృష్టించిన ఈ 'కొవ్వు' భ్రమలన్నీ వీడిపోయి, శ్రీవారి లడ్డూ ప్రసాదం స్వచ్ఛంగా ఉందని తేలడంతో భక్తులు ఊపిరి పీల్చుకుంటున్నారని, అబద్దాల పునాదులపై విష ప్రచారంతో లబ్ధి పొందాలన్న చంద్రబాబు రచించిన కుట్ర చివరకు కూలిపోయింది, నిజం గెలిచింది, అబద్ధం ఓడిందన్నారు. చంద్రబాబు ఇప్పటికైనా చెంపలు వేసుకుని ప్రజలకు, భక్తులకు క్షమాపణలు చెప్పాలన్నారు. చంద్రబాబుకు ఇకనైనా మంచి బుద్ధి ప్రసాదించాలని, ఆ వెంకటేశ్వర స్వామిని వేడుకుంటున్నామని కాకాణి పేర్కొన్నారు.

## 13న అక్కంపేటకు పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల




**మనుబోలు, మేజర్‌న్యూస్ :** ఉపాధి హామీ యాత్రలో భాగంగా ఫిబ్రవరి 13 ఉదయం 9గంటలకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దివంగత నేత వైఎస్ఆర్ తనయురాలు వైఎస్ షర్మిల రెడ్డి నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్వగ్రామం మనుబోలు మండలంలోని అక్కంపేటకు విచేస్తున్నారని సర్వేపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండ్ల హరిబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 13వ తేదీన అక్కంపేట గ్రామంలో వైఎస్ఆర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణగావించి, రచ్చబండ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధి హామీ పథక కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ పాల్గొనాలని బండ్ల హరిబాబు తెలిపారు.

## కోదండరామస్వామి ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రశాంతమ్మ



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరు పట్టణంలోని కోదండరామస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు అర్చకులు ఘనస్వాగతం పలికారు. కోదండ రామస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి.. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందచేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సంక్షేమమే.. ప్రభుత్వ ధ్యేయం

*(మొదటి పేజీ తరువాయి)*

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో చారిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకున్నామని చైర్మన్ తెలిపారు. విధుల్లో ఉండగా ప్రమాదవశాత్తు మరణిస్తే సదరు ఉద్యోగి కుటుంబానికి రూ.1 కోటి బీమా అందుతుంది. సహజ మరణం సంభవిస్తే రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకున్నాం. మెడికల్లీ అన్‌ఫిట్ అయిన 670 మందికి ప్రత్యామ్నాయ ఉపాధి లేదా ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నాం. నిలిచిపోయిన కారుణ్య నియామకాలను పునరుద్ధరించడంతో పాటు, కింది స్థాయి సిబ్బందికి గతంలో ఉన్న విధంగానే ప్రమోషన్లు కల్పించాలని బోర్డు నిర్ణయించింది. త్వరలో 1300 ఎలక్ట్రిక్ బస్సులు ప్రయాణికుల సౌకర్యార్థం సంస్థలో భారీ మార్పులు చేపడుతున్నట్లు సురేష్ రెడ్డి వెల్లడించారు. ఇప్పటికే 1489 కొత్త బస్సులను ప్రవేశపెట్టామని, త్వరలోనే మరో 1300 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తెస్తామని చెప్పారు. గూడూరు బస్టాండ్ ఆధునీకరణకు బోర్డు ఆమోదం తెలిపింది. వాకాడు డిపో, వెంకటాచలం ట్రైనింగ్ కాలేజీ మరమ్మతులకు నిధులు కేటాయించామని తెలిపారు.

### మహిళా ప్రయాణికులకు భరోసా..

'స్త్రీ శక్తి' పథకం వల్ల బస్సులు తగ్గాయనేది కేవలం దుష్ప్రచారమేనని, మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అత్యంత సమర్థవంతంగా అమలు చేస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. బస్టాండ్లలో భద్రత కోసం ప్రైవేట్ సెక్యూరిటీని ఏర్పాటు చేస్తున్నామని, ప్రయాణికుల నుంచి వసూలు చేసే సెస్సును తిరిగి బస్టాండ్లలో మౌలిక వసతులకే ఖర్చు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## తహసీల్దారు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** కోవూరు మండల తహసీల్దారు సిహెచ్ సుబ్బయ్య సతీమణి చలంచర్ల స్వాతి మరణవార్త విన్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ధనలక్ష్మీపురంలోని తహసీల్దారు నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మృతురాలి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. పరామర్శించిన వారిలో పెన్నాడెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, పడుగుపాడు టిడిపి ఇన్చార్జ్ జెట్టి మదన్ రెడ్డి, టిడిపి నాయకులు రాఖీ తదితరులు ఉన్నారు.

# నీటి వాడకంలో పొదుపు చర్యలు పాటించాలి

- ఐఏబి తీర్మానం ప్రకారం ఖరీఫ్ సీజన్లో 7420 ఎకరాలకు సాగునీరు విడుదల
- పునరావాసాల్లో మైనర్ వర్కులు చేపట్టేందుకు ప్రతిపాదనలు
- చెన్నైకి రోజువారి కోటా కింద 2332 క్యూసెక్కుల త్రాగునీరు
- ఎస్ఎస్ఎల్సీ, ఎస్బి సబ్ డివిజన్-3 డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.ప్రసున్న



**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేస్తున్న రైతాంగం అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కండలేరు జలాశయం నుంచి 7420 ఎకరాల ఆయకట్టును సస్యశ్యామలం చేసేందుకు అవసరమైన సాగునీరు విడుదల చేస్తున్నట్లు ఎస్ఎస్ఎల్సీ, ఎస్బి సబ్ డివిజన్- 3 డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వి.ప్రసున్న తెలిపారు. స్థానిక కొత్తూరు తెలుగు గంగ క్యాంపు కాలనీ ఆవరణలో ఉన్న సబ్ డివిజన్ 3 డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయ చాంబర్ నందు ఆమె **మేజర్‌న్యూస్**తో మాట్లాడుతూ.. సాగు త్రాగు అవసరాలను తీర్చే అక్షయపాత్ర లాంటి కండలేరు రిజర్వాయర్ వనరును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కండలేరు పరివాహక ప్రాంతాల్లోని రైతాంగంతోపాటు ప్రజలు సైతం నీటి వాడకంలో పొదుపు చర్యలు పాటిస్తూ.. ప్రతి నీటి బొట్టును వృథా కాకుండా ఒడిసి పట్టి సద్వినియోగ పరుచుకోవాల్సిన బాధ్యతను తీసుకోవాలన్నారు. అదేవిధంగా మొదటి బ్రాంచ్ కెనాల్ ఒకటవ కిలోమీటర్ నుంచి 11.213 కిలోమీటర్ల వరకు.. అలాగే సత్యసాయి గంగ కెనాల్‌కు సంబంధించి 29వ కిలోమీటర్ల నుంచి 39వ కిలోమీటర్ల వరకు ఎస్ఎస్ఎల్సీ, ఎస్బి సబ్ డివిజన్-3 పరిధిలోకి వస్తాయన్నారు. ఐఏబి తీర్మానం ప్రకారం ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేస్తున్న రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సబ్ డివిజన్ 3 ఆధీనంలో ఉన్న మొదటి బ్రాంచ్ కెనాల్ ద్వారా 7420 ఎకరాల ఆయకట్టు పంటలకు రోజువారి కోటా కింద 85 క్యూసెక్కుల చొప్పున సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియ జూన్ నెలాఖరు వరకు కొనసాగుతుందన్నారు. ఇదేక్రమంలో పొరుగు రాష్ట్రమైన చెన్నై ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చేందుకు రోజువారీ కోటా కింద 232 క్యూసెక్కుల చొప్పున తాగునీరు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఎఎస్ఎస్ఎల్సీ, ఎస్బి సబ్ డివిజన్ 3 పరిధిలో ఉన్న దాచూరు, కమ్మపల్లి, రామకూరు, వెలుగోను, తూమాయి, గిలకపాడు తదితర 6 కేంద్రాల్లో ఆలయాల నిర్మాణాలు ఇతర మైనర్ వర్క్‌లకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదిత నివేదికలు పంపడం జరిగిందన్నారు. ముఖ్యంగా కెనాల్స్ ప్రవాహాలు, నిండుకుండలను తలపిస్తున్న జలాశయాలు చెరువుల్లో సరదాగా మొదలయ్యే ఈతవల్ల ఎదురయ్యే అనర్ధాలతోపాటు వాటి పర్యావసానాలపై ప్రజలతోపాటు ప్రత్యేకించి తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, ఇతర కుటుంబసభ్యులు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఈత నేర్చుకోవాలన్న కోరిక మంచిదే అయినప్పటికీ అందుకు అనువైన వసతులు, ఇతర సౌకర్యాలు కలిగిన ప్రమాద రహిత ప్రదేశాలను ఎంచుకోవడం శ్రేయస్కరమన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కండలేరు రిజర్వాయర్‌తోపాటు పరిసర ప్రాంతాల్లోని కాలువల వద్ద స్పెషల్ మానిటరింగ్ చర్యలతో పటిష్ట పర్యవేక్షణ నిమిత్తం అధికారులను అప్రమత్తం చేసి అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం, ఉన్నతాధికారుల మార్గదర్శకాలను శిరోధార్యంగా భావించి సహోద్యోగుల సహకారం రైతులు ప్రజల భాగస్వామ్యాలతో అభివృద్ధి లక్ష్యాలను నూరు శాతం ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు.

# జిల్లాలో రైతులకు సరిపడే యూరియా ఉంది : జేడీఏ



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని సొసైటీ కార్యాలయం వద్ద యురియా పంపిణీ కార్యక్రమంలో రైతులు పడుతున్న ఆందోళన గురించి జిల్లా వ్యవసాయ అధికారి పి.సత్యవాణి మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లాలో రైతులకు కావలసిన యురియా అందుబాటులో ఉందని రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని జిల్లాలో ఏరియా కొరత లేదని జిల్లా వ్యవసాయ అధికారి పి.సత్యవాణి తెలిపారు. మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో యూరియా పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సైదాపురం మండలంలో నిమ్మ రైతులు 10వేల ఎకరాలు ఉన్నాయని, అదేవిధంగా వరి పంట 5వేల ఎకరాలు వరి రైతులు పండిస్తున్నారని, దీనికి సంబంధించి ఇప్పటివరకు 1167 మెట్రిక్ టన్నుల యూరియాని రైతు సేవ కేంద్రాలకు సొసైటీ ద్వారా ప్రైవేటు డీలర్ల ద్వారా పంపిణీ కార్యక్రమం చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి పి.సత్యవాణి, ఏడిఏ నరిసేజ్, ఏడిఏ శ్రీదేవి, సొసైటీ సీఈఓ శ్రీనివాసులు, బంకాపురి రమణయ్య, మండల వ్యవసాయ అధికారి హైమావతి మండలంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ స్మశాన వాటికలో ఇతరులను రానివ్వం

## రాష్ట్ర హిందూ చైతన్య వేదిక విభాగం వెల్లడి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు గ్రామపంచాయతీ పరిధిలోని హిందూ స్మశాన వాటిక ప్రాంతంలో ఇతరులకు స్థలం ఇచ్చే ప్రసక్తే లేదని రాష్ట్ర హిందూ చైతన్య వేదిక స్పష్టం చేసింది. గురువారం సాయంత్రం యాదవ వీధిలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక సాగునీటి సంఘం అధ్యక్షుడు కాకుటూరు రవీంద్ర రెడ్డి నివాసం లో రాష్ట్ర హిందూ చైతన్య వేదిక మీడియా సమావేశాన్ని జరిపింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర హిందూ చైతన్య వేదిక ప్రచార విభాగం కన్వీనర్ కాకు మురళీరెడ్డి మాట్లాడారు. హిందూ ధర్మానికి పరమ పవిత్రమైన హిందూ స్మశాన వాటిక ప్రాంతంలో కొంత భూభాగాన్ని క్రైస్తవులకు ఇవ్వాలన్న ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అర్హులైన క్రైస్తవులకు ప్రభుత్వ చట్టాల ప్రకారం మరోచోట స్మశాన స్థలం కేటాయించాలన్నారు. హిందూ ధర్మంలో హిందూ స్మశాన వాటికలో అన్యమతస్తులకు స్మశాన స్థలం ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. హిందూ స్మశానాన్ని కాపాడుకునే ప్రయత్నంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ని కలిసి వినతిపత్రం ఇస్తామన్నారు. హిందూ ధర్మాన్ని రక్షించుకునేందుకు హిందూ స్మశాన వాటికను సంరక్షించుకుంటూ పోరాటాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో హిందూ చైతన్య వేదిక రాష్ట్ర సమన్వయకర్త పిజి మహేష్, హిందూ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు సాయి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మ మోహన్ కిషోర్, ఓబీసీ మోర్చా మండలాధ్యక్షుడు పవన్ ప్రజాపతి, తదితరులు పాల్గొన్నారు.

# కావలి ఎడవల్లి పాఠశాల తనిఖీ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం కావలి ఎడవల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా వృత్తి విద్య శిక్షణ కేంద్రం నుండి సీనియర్ అధ్యాపకులు నటరాజన్ మూర్తి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరీక్షించడం జరిగింది, విద్యార్థుల అసెస్మెంట్ పుస్తకాలను, నోటు పుస్తకాలను పరిశీలించారు. వెనుకబడిన తరగతుల విద్యార్థులకు సులభతరంలో ఎలా బోధించాలి అనే విషయంపై సలహాలు ఇవ్వడం జరిగింది. అలాగే పాఠశాల మధ్యాహ్న భోజనం పరిశీలించి వంటదారులకు సూచనలు చేశారు. అనంతరం మధ్యాహ్నం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవతరగతి 100 రోజులు రెమిడియల్ తరగతులు పరిశీలించిచారు. నూరు శాతం ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు జ్యోతి, డి.సాయి ప్రసాద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు డాక్టర్ మురళీకృష్ణ సాయం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయుడు, జ్యోతిష శిరోమణి డాక్టర్ జీవీబీ మురళీకృష్ణ గురువారం సాయం చేశారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా 20 మంది పేద విద్యార్థులకు విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. పాత హరిజన వాడ ప్రైమరీ, అంగన్వాడి పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు పలకలు, బలపాలు, నోట పుస్తకాలు, పెన్సిల్స్, రబ్బర్లు, బిస్కెట్లు సొంత నిధులు ద్వారా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు సాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ మాధురి, సమీప ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు జనార్ధన్, సిహెచ్ వి.కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అకస్మాత్ తనిఖీలు నిర్వహించిన ఎంపీడీఓ



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని తుమ్మల తలుపూరీరు స్వర్ణ గ్రామ సచివాలయంలో సైదాపురం మండలం ఎంపీడీవో ఎంవి మోహన్ రెడ్డి అకస్మాత్ తనిఖీలు చేయడం జరిగింది. సచివాలయం సిబ్బంది టైం టు టైం డ్యూటీ కి వస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. అంతేకాకుండా యూనిఫైడ్ ఫ్యామిలీ బెనిఫిట్ సర్వే, సిటిజెన్, ఈ కేవైసీ సర్వే మరియు ఇతర సర్వేల గురించి ఎంతవరకు పని చేశారన్న విషయాలపై చర్చించి మిగతా బ్యాలెన్స్ ఉన్నటువంటి వాటిని కూడా త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో ఎంవి మోహన్‌రెడ్డి తెలిపారు. అనంతరంఆయన సచివాలయంలోని రికార్డులు అన్నీ కూడా పరిశీలించి సచివాలయ సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో ఎంవి మోహన్ రెడ్డి తెలిపారు.

## నిబద్ధత కలిగిన కార్యకర్తల కృషి ఫలితంగానే..

# టీడీపీకి 164 సీట్లు వచ్చాయి



- ఐకమత్యంగా ఉండండి, ప్రతిపక్ష పార్టీల విమర్శలకు ? దీటుగా సమాధానం చెప్పండి
- పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అక్రమ కేసులకు గురై జైళ్ళ కెళ్ళిన కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది
- ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించండి
- ప్రజా సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే ప్రతి మండలంలో కార్యాలయాల ఏర్పాటు
- పార్టీకి చెడ్డ పేరు తెచ్చే పనుల కోసం అధికారులపై ఒత్తిడి తేవద్దు
- ప్రజా సమస్యల పరిష్కార విషయంలో అధికారులు నాయకులకు సహకరించాలి
- ప్రతి మండలంలో నెలకోసారి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి పార్టీని సంస్థాగతంగా బలవబతం చేస్తాను
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకులు మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో కార్యకర్తలు పని చేయాలి
- కోవూరు మండల టీడీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌ల స్ఫూర్తితో కార్యకర్తలు పని చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. వారానికోసారి గ్రామస్థాయిలో నెలకోసారి మండల స్థాయిలో.. నాయకులను సమన్వయం చేసుకొని కార్యకర్తల సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని గ్రామ మండల పార్టీ అధ్యక్షులకు సూచించారు. గ్రామ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన నాయకులు క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసే దిశగా కృషి చేయాలన్నారు కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదికగా ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టాలని టీడీపీ నాయకులు కార్యకర్తలకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆదేశించారు. గత వైసిపి పాలనలో అక్రమ అక్రమ కేసులు ఎదుర్కొని జైళ్ల కెళ్లిన కార్యకర్తలకు పార్టీ ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. నిబద్ధతగల కార్యకర్తల కృషి ఫలితంగానే 2024లో తెలుగుదేశం పార్టీ 164 సీట్లు సాధించి అధికారంలోకి వచ్చింద న్నారు. ఆత్మీయ సమావేశంలో చంద్రన్న భీమా గురించి ప్రస్తావించిన నాయకులకు ఆమె సమాధానమిస్తూ అనారోగ్య బాధితుల పట్ల ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు మానవత్వంతో స్పందిస్తూ కోవూరు ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా 7కోట్ల రూపాయలు సహాయం చేసిన విష యాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజా సమస్యల పరిష్కార విష యంలో నాయకులకు సహకరించాలని ఆమె అధికారులకు ఆదేశించారు. పార్టీకి చెడ్డ పేరు తెచ్చే అక్రమ గ్రావెల్ ఇసుక తవ్వకాలకు సంబంధించిన పనుల కోసం అధికారులపై ఒత్తిడి తేవద్దని నాయకులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలైన అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, తల్లికి వందనం, మత్స్యకార సేవలలో తదితర సంక్షేమ పథకాలు మరియు కోట పేపర్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత గ్రామ గ్రామాన జరుగుతున్న అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి నాయ కులు, కార్యకర్తలను కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కోవూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలలో త్వరలోనే పార్టీ కార్యాలయాలు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రకటించారు. సచివాలయ సిబ్బంది తో సమన్వయం చేసుకొని గ్రామస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆమె కార్యకర్తలకు హితోపదేశం చేశారు. కార్యకర్తలతో సహకరించే విధంగా మండల స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి సచి వాలయ సిబ్బందికు దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని ఆమె పేర్కొ న్నారు. కోవూరు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం తన ఇంటి తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయన్నారు. నాయకులు, కార్యకర్తలకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తనతో వచ్చి చెప్పుకోవచ్చునని సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తేవాలని తాను ప్రజా సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. అలకలు వీడి నాయకులు అందరూ ఐకమత్యంగా తనకు అండగా ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, కోవూరు టీడీపీ మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, జొన్నవాడ ఆలయ చైర్మన్ తిరుమూరు సుధాకర్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు ఇంత మల్లారెడ్డి, కాటంరెడ్డి కృష్ణారెడ్డి, జెట్టి మదన్ రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షులు అతిపల్లి శివారెడ్డి, జిల్లా టీడీపీ కార్యదర్శి యాకసిరి వెంకటరమణ రమణమ్మ, కోవూరు సర్పంచ్ యాకసిరి విజయమ్మ, ఎంపీపీ తుమ్మల పార్వతి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ముసలి సుధాకర్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్‌లతోపాటు టీడీపీ యూనిట్, క్లస్టర్, బూత్ కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు.

## జొన్నవాడ దేవస్థానంలో టెండర్ల ప్రక్రియ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని జొన్నవాడ క్షేత్రం, శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం 2026–27 ఆర్థిక సంవత్సరమునకు గాను దేవస్థానంకు ప్రసాదం తయారీకి ఫల సరుకులు సరఫరా చేయుట, అన్న ప్రసాదం తయారీకి ఫల సరుకులు సర ఫరా చేయుట, పడితరం ఫల సరుకులు సర ఫరా చేయుట, పొరుగు సేవ సిబ్బంది సరఫరా గాను ఈ-ప్రోక్యూర్మెంట్ టెండర్, పుష్పం సరఫరా చేయుట, కూరగాయలు సరఫరా చేయుట, పూజ అభిషేక సామాగ్రి, పాలు, పెరుగు సరఫరా చేయుట, కరెంటు సామానులు సరఫరా, పారిశుద్ధ్య సామగ్రి సరఫరా, వంట చెరకు సరఫరా చేయుట, శేష వస్త్రములు సరఫరా చేయుట, స్టేషనరీ సరఫరా చేయుటకు గాను గురువారం నాడు దేవస్థాన కార్యాలయం నందు సీల్డ్ టెండర్లు నిర్వహించుట జరిగింది. ప్రింటింగ్ చేయుట, ప్లంబింగ్ సరఫరా చేయుట టెండర్లు ఎవ్వరు పాల్గొనందున వాయిదా వేశారు. ఈ టెండర్ నందు దేవదాయ శాఖ అధికారులు, దేవస్థాన సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి, పాలక మండలి సభ్యులు కీలుకుప్ప శ్రీనివాసులు, ముంగర సుధాకర్, రామాయణం సుధారాణి, టెండరుదారులు, గ్రామస్తులు, దేవస్థాన సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సెంటర్‌ను ప్రారంభించిన ఎంపీడీఓ



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని రామపురం గ్రామ సచివా లయంలో నూతన ఆధార్ కేంద్రాన్ని ఎంపీడీఓ రమణారెడ్డి చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. మండలంలోని ప్రజలందరూ ఈ ఆధార్ సెంటర్‌ని ఉపయోగిం చుకోవాలని తెలిపారు. ఇటీవల ఆధార్ సెంటర్ లేక అటు ప్రకాశం జిల్లా పామూరు, ఇటు దుత్తలూరు బయట ప్రదేశాలకు వెళ్లాల్సిన అవసరం ఉండేదని ఇప్పుడు అలాంటి అవసరం లేకుండా మండలంలోని రామా పురం సచివాలయంలో ఆదార్ సేవలను వినియోగించుకోవచ్చు అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, డిప్యూటీ ఎంపీడీవో రమేష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మాధవ్, సచివాలయ సిబ్బంది, గ్రామ టీడీపీ యువ నాయకులు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులు భాద్యతగా పనిచేయాలి : డీపీఓ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రతి పంచాయతీ కార్యదర్శి బాధ్యతగా పని చేసి కేటాయించిన లక్ష్యాలను అధిగమించాలని, లేదంటే శాఖా పరమైన చర్యలు తప్పవని జిల్లాపంచాయతీ అధి కారి వసుమతి హెచ్చరించారు. గురువారం స్థాని క స్త్రీశక్తి భవనంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె విలేఖరులతో మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 31శాతం మాత్రమే ఇంటి పన్నులు వసూలయ్యాయన్నారు. వచ్చేనెల 15వ తేదీ నాటికి నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలన్నారు. ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామం తీర్చిదిద్దాలన్నారు. చెత్తసంపద తయారీ కేంద్రాలు ఉన్న పంచాయతీల్లో వర్మీకంపోస్ట్ తయారు చేసి రైతులకు విక్రయించాలన్నారు. ప్రతి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రానికి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. నిర్దేశిం చిన సమయంలోపు పన్నులు వసూలు చేయక పోతే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డీఎల్డీవో రమణయ్య, ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో మోహన్‌రావు తదిరులు పాల్గొన్నారు.

## అక్రమ గ్యాస్ వ్యాపారంపై అధికారులు దాడులు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** నేలటూరు ప్రాంతంలో గ్యాస్ మాఫియా అక్రమంగా వంట, వ్యాపారం గ్యాస్ సిలిండర్లను నిల్వ చేసుకుంటూ తద్వారా చిన్నపాటి సిలిండర్లకు గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తూ అక్రమ వ్యాపారం చేస్తున్న దుకాణంపై గురువారం సివిల్ సప్లై విజిలెన్స్ అధికారులు దాడు లు చేశారు. చాలాకాలంగా చీకటి వ్యాపారం చేస్తున్న గ్యాస్ మాఫియాను పట్టుకున్నారు. వివిధ కంపెనీల గ్యాస్ సిలిండర్లు గుర్తించారు. సుమారు రూ. 1.34లక్షల ప్రాపర్టీని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

# చేనేత గర్జన సభ గోడపత్రిక ఆవిష్కరణ

- మేనిఫెస్టోలో పెట్టిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయలేదు
- చేనేత సంఘాల రాష్ట్ర కో కన్వీనర్ బుధవరపు బాలాజీ



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** చేనేత సంఘాల ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని అరవింద్ నగర్‌లో గల మన హాస్పిటల్ నందు చేనేత సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఫిబ్రవరి 22వ తేదీ మంగళగిరిలో గల నేతన్న సర్కిల్ వద్ద చేనేత గర్జన సభ యొక్క గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘాల రాష్ట్ర కోకన్వీనర్ బుధవరపు బాలాజీ మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయలేదు. గత సంవత్సరం ఆగస్టు ఏడో తేదీ చేనేత దినోత్సవం రోజు స్వయంగా ముఖ్యమంత్రి గారే ఉచిత విద్యుత్ హామీను అమలులోకి తెస్తున్నామని చెప్పినారు. ఇప్పటివరకు ఆ యొక్క హామీని అమలు కాలేదు. మంత్రిమండలిలో ముఖ్య మంత్రిగారే నేతన్న నేస్తం పథకాన్ని కూడా క్యాబినెట్లో ఆమోదించి త్వరలో అమలులోకి తీసుకొస్తామని చెప్పినారు ఆ హామీ కూడా నేటికీ అమలు కాలేదు. చేనేత సొసైటీలకు రావలసిన బకాయిలు 203 కోట్లు ప్రభుత్వం ఇంతవరకు నిధులు విడుదల చేయలేదు. చేనేత వస్త్రాలపై విధించిన జీఎస్టీ ని కూడా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పూర్తిగా రద్దు చేస్తామని గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తొలగించకపోతే రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని కూడా ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు. ఇంతవరకు ఏ ఒక్క హామీని కూడా ప్రభుత్వము అమలు జరపలేదు. చేనేత కార్మికులకు గిట్టుబాటు ధర లేక అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకుని వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇలాంటి ఎన్నో ఆత్మహత్యలు రాష్ట్రంలో ప్రతిచోట జరుగుతూనే ఉన్నాయి. ఈ హామీలు అమలు చేయడం లేదు కాబట్టి ఫిబ్రవరి 2వ తేదీ మంగళగిరిలో చేనేత గర్జన పేరుతో ఒక భారీ ర్యాలీ సభ జరిపి ప్రభుత్వానికి చేనేతలు తమ యొక్క నిరసన గళాన్ని వినిపిస్తున్నారు అని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు చేనేత సంఘాల రాష్ట్ర కోకన్వీర్ పిల్లలమర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ చేనేతలను రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఓటు బ్యాంక్ గానే చూస్తుందని వారి యొక్క సంక్షేమం అభివృద్ధి పట్టించుకోవడం లేదని రాష్ట్రంలో ఉండే ప్రతి ఒక్క చేనేత కుటుంబం మంగళగిరిలో జరిగే చేనేత గర్జనలో పాల్గొని తమ యొక్క సత్తా చాటాలని ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తెలియజేశారు. చేనేత సంఘాల రాష్ట్ర కోకన్వీనర్ బండారు ఆనంద ప్రసాద్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం నేతన్న నేస్తం పథకాన్ని అమలు చేస్తే కూటమి ప్రభుత్వం దానికి ఒక వెయ్యి రూపాయలు అదనంగా కలిపి 25వేలు నగదును అందిస్తామని మేనిఫెస్టోలో పెట్టి ఇస్తామని చెప్పి ఇంతవరకు అమలు జరపలేదని ఇలాంటి బూటకపు వాగ్దానాలు చేయడం చేనేతలకు మరణ శాసనం లాంటిదని, చేనేత సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు జరిపి నూతన అధ్యక్షులు ఎన్నుకొని అపోని బలోపేతం చేయాలని వారు తమ యొక్క అభిప్రాయాన్ని ఈ సమావేశంలోప్రభుత్వానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా చేనేత సంఘాల ప్రతినిధులు కటికాల వెంకటేశ్వర్లు, పమజుల శంకరయ్య, పముజుల హరి, సోమ గోపాల్, సోమ అనురాధ, జానపాటి రామసుబ్బయ్య, బడతల ప్రభాకర్, దోనెపూడి కోటేశ్వరరావు, ఆకు రాత్రి మణీంద్ర, సోమ పురంధర్, పూజల లక్ష్మీనారాయణ, చింత గింజల సుబ్రహ్మణ్యం, చింతలపూడి పెంచలయ్య, కొప్పర్తి చంద్రశేఖర్ చేనేత సంఘాల ప్రతినిధులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ అధికారులతో ఇన్‌చార్జ్ మేయర్ సమీక్ష



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్ గురువారం మేయర్ ఛాంబర్ నందు టౌన్ ప్లానింగ్ విభాగం వారితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్లానింగ్ అధికారులను ఎల్ఆర్ఎస్ అప్లికేషన్లు గురించి అలాగే బీపీఎస్‌కు సంబంధించి సమీక్ష నిర్వహించారు. ప్లానింగ్ అధికారులు సిబ్బందిని ఉద్దేశించి మేయర్ మాట్లాడుతూ.. కార్పొరేషన్ ఆదాయ వనరుల రెవిన్యూ వాటర్ టాక్స్ బిల్డింగ్ ప్లాన్లకు సంబంధించి ఫీజులు ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం ఇచ్చిన ఎల్ఆర్ఎస్, బీపీఎస్ ద్వారా రాబడి పెంచుకోవాలని, అందుకుగాను సానుకూల ఆలోచనలతో సిబ్బంది పని చేయాలని సూచించారు. నగరంలోని బీపీఎస్‌కు వర్తించిన టువంటి భవనాలు, కమర్షియల్ భవనాలను గుర్తించి సంబంధిత యజమానులకు అవగాహన కల్పించి రాష్ట్ర ప్రభుత్వం అవకాశమిచ్చిన బీపీఎస్ స్కీము ద్వారా రెగ్యులర్ చేసి విధంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ రఘునాధరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ సతీష్, సూపర్నెంట్ ప్రవీణ్ కుమార్, బిల్డింగ్ ఓవర్సీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తలనొప్పులను నిర్లక్ష్యం చేయొద్దు మెదడు కణితులకు అవే తొలి సంకేతాలు

**డాక్టర్ దినేష్ గంగపట్నం, మెడికవర్ హాస్పిటల్ వైద్యులు**



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** తరచుగా వచ్చే తలనొప్పులు, అకస్మాత్తుగా ఫిట్స్ రావడం, చూపు మసకబారడం వంటి లక్షణాలను చాలా మంది సాధారణ సమస్యలుగా భావించి నిర్లక్ష్యం చేస్తున్నారని, అయితే ఇవి మెదడు కణితులకు తొలి సంకేతాలై ఉండొచ్చని నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్‌లోని కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డాక్టర్ దినేష్ గంగపట్నం హెచ్చరించారు. మెదడులో అసాధారణ కణాల పెరుగుదల వల్ల ఏర్పడే బ్రెయిన్ ట్యూమర్లు నిర్దోషమైనవైనా, ప్రమాదకరమైనవైనా ఉండవచ్చని ఆయన తెలిపారు. మారుతున్న జీవనశైలి, జన్యుపరమైన మార్పులు, అధిక రేడియేషన్ ప్రభావం వంటి అంశాలు బ్రెయిన్ ట్యూమర్లకు కారణాలుగా మారుతున్నాయని డా. దినేష్ గంగపట్నం వివరించారు. ముఖ్యంగా ఉదయం లేచిన వెంటనే తీవ్రమైన తలనొప్పులు, వాంతులు, చేతులు లేదా కాళ్లలో బలహీనత, మాటల్లో తడబాటు, జ్ఞాపకశక్తి తగ్గడం, ప్రవర్తనలో మార్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే న్యూరో వైద్యులను సంప్రదించడం అత్యవసరమని సూచించారు. మెదడు కణితుల విషయంలో సకాలంలో నిర్ధారణే ప్రాణరక్షణ. తొలిదశలో చికిత్స ప్రారంభిస్తే రోగి పూర్తిగా కోలుకునే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి. కాబట్టి నాడీ సంబంధిత లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ దినేష్ గంగాపట్నం స్పష్టం చేశారు.

## రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయండి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పుచ్చులపల్లి సుందరయ్య భవనంలో వచ్చేనెల 1వ తేదీన వెలగొండ సాధన సమితి, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశానిన విజయవంతం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా నాయకుడు కాకు వెంకటయ్య పిలుపునిచ్చారు. అందులో భాగంగా గుర వారం మండలంలోని పుల్లాయపల్లి, బోడబండ తదితర గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనన్న బడ్జెట్ సమావేశాల్లో వెలుగొండ, సీతారాంసాగర్, పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్లకు అధిక నిధులు కేటాయించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి ఏళ్లు గడుస్తున్నా నిధులు సక్రమంగా కేటాయించకపోవడం దారుణమన్నారు. ప్రాజెక్టు నిర్మాణాలు పూర్తి చేసి మెట్ల ప్రాంత వాసుల సాగు, తాగునీటి కష్టాలు తీర్చాలన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** బస్సులో పోగొట్టుకున్న బ్యాగును గుర్తించి తిరిగి ప్రయాణికుడికి అందించి నిజాయితీని ఆర్టీసీ కండక్టర్ చాటుకున్నారు. వరికుంటపాడు మండలం ఇస్కపల్లి గ్రామానికి చెందిన ప్రసాద్ నెలూరు వెళ్లేందుకు ఉదయగిరిలో ఆర్టీసీ బస్సు ఎక్కాడు. బస్సు నెల్లూరు వెళ్లగా పూలే బొమ్మ సెంటర్లో బ్యాగు మర్చిపోయి దిగేశాడు. ఆత్మకూరు బస్టాండ్లో ప్రయాణికులంతా దిగిపోయిన తరువాత కండక్టర్ నాగరాజు బ్యాగును గుర్తించి పరిశీలించగా అందులో రూ.10వేలు నగదు, వైద్యశాల పత్రాలు ఉన్నాయి. కొంత సమయం తరువాత ప్రసాద్ బస్టాండ్కు చేరుకుని కండక్టర్ను అడిగాడు. కండక్టర్ డిపో అధికారులకు సూచించి అతని పూర్తి వివరాలు తెలుసుకుని బాధితుడికి బ్యాగు అందజేశాడు. ఈ సందర్భంగా నాగరాజును పలువురు అభినందించారు.

## డీసీపల్లిలో ఏసీబి అధికారుల సోదాలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని డీసీపల్లి ఎస్సీ కాలనీలో విజయవాడ, కడప ఏసీబీ అధికారులు రెండిళ్లలో గురువారం సోదాలు నిర్వహించారు. రేణిగుంట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తూ సస్పెండ్‌కు గురైన నల్లిపోగు తిరుమలేశు అక్రమ ఆస్తులు కలిగి ఉన్నాడని కోర్టు ఆదేశాల మేరకు తిరుమలేశు బంధువులు నల్లిపోగు రమణయ్య, నల్లిపోగు శ్రీను అనే వ్యక్తులకు చెందిన ఇళ్లలో సోదాలు నిర్వహించడం జరిగిందని ఏసీబీ అధికారులు తెలిపారు. తిరుమలేశు 20కోట్ల అక్రమ ఆస్తులు కలిగి ఉన్నాడనే కోర్టు సమాచారంతో ఈ సోదాలు వారి బంధువుల ఇళ్లల్లో నిర్వహించినట్లు తెలిపారు. రెండు నివాసాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం సమయం వరకు సోదాలు చేయడం జరిగింది. వారి వద్దనున్న కొన్ని డాక్యుమెంట్లను తీసుకున్నారు. ఆ డాక్యుమెంట్లను కోర్టులో పొందుపరుస్తామని తదుపరి నిర్ణయం కోర్టు ఆదేశాల మేరకు జరుగుతుందని ఏసీబీ అధికారులు తెలియజేశారు. ఉన్నట్లుండి మర్రిపాడు మండలం డీసీపల్లిలో ఏసీబీ సోదాలు నిర్వహించడంతో గ్రామంలో కలకలం సృష్టించింది. ఈ సోదాల్లో విజయవాడకు చెందిన ఏసీబీ అధికారులు ఎంవి రమణయ్య, రమేష్, హరిబాబులతోపాటు కడప అధికారులు కూడా ఉన్నారు.

# వీఎస్‌యూలో అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు బహుళ శాఖల సమన్వయం అవసరం: వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వీఎస్‌యు)లో సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో, పీఎం–ఉష నిధుల సహకారంతో 'బహుళశాఖల సహకారంతో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డిజిఎస్) పురోగతి–సామాజిక అభివృద్ధికి మార్గాలు' అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సును విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించాలంటే బహుళశాఖల మధ్య సమన్వయం అత్యంత అవసరమని పేర్కొన్నారు. పేదరిక నిర్మూలన, సమానత్వం, నాణ్యమైన విద్య, ఆరోగ్యం వంటి అంశాలపై జరిగే పరిశోధనలు కేవలం సిద్ధాంతాలకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడేలా ఆచరణాత్మకంగా ఉండాలన్నారు. సదస్సులో విశిష్ట అతిథిగా పాల్గొన్న విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత మాట్లాడుతూ.. సోషల్ వర్క్ విభాగం నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ సదస్సు సమాజాభివృద్ధికి దోహదపడుతుందని, పరిశోధన ఫలితాలు ప్రజలకు మేలు చేకూర్చేలా ఉండాలని ఆకాంక్షించారు. కీలక ఉపన్యాసకులుగా బెంగళూరులోని డాక్టర్ మన్మోహన్ సింగ్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య రమేష్ బి.ప్రసంగిస్తూ, ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న సామాజిక సమస్యలకు పరిష్కార మార్గాలు చూపడంలో విద్యాసంస్థల పాత్ర కీలకమని, బహుళశాఖల పరిశోధనల



ద్వారానే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అంతర్జాతీయ ఇన్విటెడ్ స్పీకర్‌గా మలేషియాకు చెందిన యూనివర్సిటీ మలేషియా తెరెంగాను ఫ్యాకల్టీ సభ్యులు అజిజుల్ యాది బిన్ యాకోప్ పాల్గొని, వివిధ దేశాల ఉత్తమ ఆచరణల మార్పిడి ద్వారా ఎస్‌డిజిఎస్ లక్ష్యాలను వేగంగా చేరుకోవచ్చని వివరించారు. అలాగే ముహమ్మద్ అబి సోఫియన్ అబ్దుల్ హైమ్ తన పరిశోధనా పత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్ విజయ, పీఎం–ఉష యాక్టివిటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.మధుమతి, డాక్టర్ బీవీ సుబ్బారెడ్డి తదితర అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానాల్లో పాల్గొన్నారు. రాబోయే రెండు రోజుల్లో వివిధ అంశాలపై పరిశోధనా పత్రాల సమర్పణలు, సాంకేతిక సదస్సులు జరగనున్నాయని నిర్వాహకులు తెలిపారు.

# నరసింహకొండపై భీష్మ ఏకాదశి లక్ష తులసి పూజ





## దేవస్థాన చైర్మన్ ఇందుపూరు అచ్యుత శంకరరెడ్డి

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ మండలం, నరసింహకొండపై వేదగిరి క్షేత్రంగా వెలసియున్న వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానంలో భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా గురువారం ఉదయం 7 గంటల నుండి స్వామివారికి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం, 8 గంటల నుండి లక్ష తులసి పూజ అత్యంత వైభవంగా నిర్వహించిన దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి, చైర్మన్ ఇందుపూరు అచ్యుత శంకర రెడ్డి, పాలక మండలి సభ్యులు, అర్చక స్వాములు తెలిపారు. భీష్మ ఏకాదశి అనగా మాఘ మాసం శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశి నాడు శ్రీ విష్ణు మూర్తిని శ్రీవిష్ణు సహస్ర నామార్చనలు తులసి దళములతో చేస్తే ఎంతో పుణ్యప్రదమని, కావున నరసింహ కొండపై జరుగు లక్ష తులసి పూజలలో భక్తులు పాల్గొని లక్ష తులసి పూజ నిర్వహించారు ఉభయకర్తలుగా మావులూరు ఈశ్వరమ్మ ధర్మ నిధి (స్పెసిఫిక్ ఎండోమెంట్) ద్వారా వారి వారసులు కలివెల పాళెం వాస్తవ్యులు చెన్నారెడ్డి సునీతమ్మ వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. ల్గసాయంత్రం 5 గంటల నుండి స్వామివారికి అమ్మవార్లకు కళ్యాణ మహోత్సవము, రాత్రి 7గంటల నుండి గిరి ప్రదక్షిణ మహోత్సవము అత్యంత వైభవంగా జరిగినట్లు ఉభయ కర్తలుగా చెన్నై వాస్తవ్యులు జక్కా వెంకటేష్ రెడ్డి కుటుంబ సభులు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## ప్రారంభమైన అంతర్ జిల్లా యువజన సమ్మేళనం

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో గురువారం మేర యువ భారత్ ఆధ్వర్యంలో అంతర్ జిల్లా యువజన సమ్మేళన కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ సమ్మేళనానికి గెస్ట్ డిస్ట్రిక్ట్‌గా శ్రీకాకుళం జిల్లా నుంచి యువత పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కో–ఆపరేటివ్ ఆఫీసర్ గురప్ప, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకట లక్ష్మి, సెట్నెల్ సీఈఓ నాగేశ్వర రావు, జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి హాజరయ్యారు. ముందుగా దీప ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకట లక్ష్మి మాట్లాడుతూ, దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇలాంటి యువజన సమ్మేళనాలు యువతలో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత విద్యతో పాటు సేవాభావాన్ని కూడా అలవరచుకోవాలని సూచించారు. జిల్లా కో–ఆపరేటివ్ ఆఫీసర్ గురప్ప మాట్లాడుతూ.. యువతకు ఇలాంటి కార్యక్రమా



లు పరస్పర అవగాహన, సాంస్కృతిక మార్పిడి కోసం ఎంతో ఉపయోగపడతాయని, భవిష్యత్తులో యువత సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. యోగా కార్యక్రమాలతోపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్రరెడ్డి మాట్లాడుతూ.. యువతలో దేశభక్తి, ఐక్యత, సేవా దృక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ అంతర్ జిల్లా యువజన సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వ్యక్తిత్వ వికాసానికి ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమ్మేళనం ద్వారా యువతకు వివిధ అంశాలపై అవగాహన కల్పించడంతోపాటు పరస్పర అనుభవాల పంచుకోలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

## పొదలకూరులో యూరియా కొరత లేదు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని 21 రైతు సేవ కేంద్రాల పరిధిలో వరి పంట సుమారు 18 వేల ఎకరాల్లో సాగులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి వి.ప్రతాప్ అన్నారు. గురువారం స్థానిక పిఎసిఎస్ కార్యాలయంలో రైతులకు యూరియా కూపన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి సాగుకు అవసరమైన యూరియా ఎరువులు రైతులకు సరిపడా అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి కొరత లేదని ఆయన స్పష్టం చేశారు. గుతువారం నాటికి మండలంలో హోల్‌సేల్, రిటైల్ ఎరువుల దుకాణాలకు 3,348.2 టన్నులు, పొదలకూరు సొసైటీకి 328 టన్నులు, రైతు సేవ కేంద్రాలకు 1,908 టన్నుల యూరియా సరఫరా చేసినట్లు ఆయన తెలిపారు. రైతులకు అవసరమైన మేరకు యూరియా పంపిణీ జరుగుతోందని పేర్కొన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించిన మోతాదులోనే యూరియా వాడాలని ఆయన సూచించారు. కొందరు రైతులు 5 నుంచి 6 కోటాల వరకు యూరియా వాడేందుకు ఆసక్తి చూపుతున్నారని, అధిక యూరియా వినియోగం వల్ల చీడపీడలు పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.

## ప్రైవి లైజ్ కమిటీ సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** అమరావతి ఏపీ శాసనమండలి ప్రాంగణంలో గురువారం జరిగిన ప్రైవిలైజ్ కమిటీ సమావేశానికి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీలకు ప్రోటోకాల్ పాటించని విషయంలో ప్రైవిలైజ్ కమిటీ పలువురు అధికారులను విచారించడం జరిగింది. దీనిపై అధికారుల వివరణ సంతృప్తికరంగా లేనందున మరోసారి.. సమావేశానికి హాజరుకావాలని కమిటీ సభ్యులు అధికారులకు తెలియజేయడం జరిగింది.

## చేవూరుని కలిసిన నారపరెడ్డి



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** ఏఐసీసీ సభ్యులు మాజీ డిసిసి అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డిని నూతన డీసీసీ అధ్యక్షులు నారపురెడ్డి కిరణ్ కుమార్‌రెడ్డి వారి నివాసంలో గురువారం మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా దేవకుమార్ రెడ్డిని శాలువాతో సత్కరించి ఇరువురు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై చర్చలు చేయడం జరిగింది. అదేవిధంగా ఏఐసిసి తీర్మానం మేరకు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు చేయాలని, గ్రామీణ స్థాయిలో ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా తీర్మానించారు. కష్ట కాలంలో పార్టీని వీడని సీనియర్ నేత చేవూరు దేవకుమార్ రెడ్డి అని కిరణ్ కుమార్ రెడ్డి కొనియాడారు. వారి సూచనలతో సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకొని త్వరలో నూతన కమిటీల నియామకం చేస్తామని డీసీసీ అధ్యక్షులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కే.సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో వేలంపాటలు, టెండర్ల నిర్వహణ

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్టలో వేంచేసియున్న శ్రీ రాజ రాజేశ్వరి అమ్మవారి దేవ స్థానం నందు గురువారం 2026–27 ఆర్థిక సంవత్సరంకు సంబంధించిన బహిరంగ వేలంపాటలు, సీల్డ్ టెండర్లు నిర్వహించడం జరిగింది. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం పెంచి బహిరంగ వేలంపాటను ఖరారు చేయడం జరిగింది. రెండు సీల్డ్ టెండర్లు మాత్రం టెండరుదారులు ఎవ్వరు కోట్ చేయనందు వాయిదా వేశయడమైనది. కార్యక్రమంలో ఆలయ సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి, రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణా ధికారి ఎన్.శ్రీధర్ నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు రఘురామమూర్తి, ఆలయ సిబ్బంది, వేలంపాట దారులు, టెండరుదారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను బాధ్యతగా నిర్వహించాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను కార్యకర్తలు బాధ్యతగా నిర్వహించాలని సీడీపీవో పుణ్యవతి సూచించారు. గురువారం తన కార్యాలయంలో మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలతో సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కార్యకర్తలు, ఆయాలు సమయపాలన పాటిస్తూ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలన్నారు. కేంద్ర నిర్వహణకు సంబంధించిన వివరాలు యాప్లో పక్కాగా నమోదు చేయాలన్నారు. అనంతరం సంబంధిత రికార్డులు పరిశీలించి తగు సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ షేక్ షాను, సిబ్బంది పాల్గొన్నారు.

## పంటల సాగులో మెలకువలు పాటించాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పంటల సాగులో రైతులు తగిన మెలకువలు పాటించి అధిక దిగుబడులు పొందాలని జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ మారుతీదేవి సూచించారు. మండలంలోని గుడినరవ ఎస్సీ కాలనీలో ఉదయగిరి ఏడీఏ చెన్నారెడ్డి ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అధిక మోతాదులో యూరియా వాడి నష్టపోవద్దన్నారు. వ్యవసాయాధికారుల సూచన మేరకే ఎరువులు వాడాలన్నారు. ఘన, ద్రవ జీవామృతం తయారీ, కషాయాల వాడకం, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు విజయకుమార్ నాయుడు, రవి, కల్యాణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విధినిర్వహణలో..

# చిత్తశుద్ధికి నిలువుటద్దం

- అంకితభావానికి నిదర్శనం
- 6నెలల్లోనే 2జిల్లా అవార్డులు
- ప్రశంశలందుకుంటున్న ఆర్డీవో పావని



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విధుల నిర్వహణపట్ల అత్యంత అంకితభావం, చిత్తశుద్ధి కలిగి సేవానిరతితో ప్రజలకు సేవలందించడంతో ఇటు ప్రజాప్రతినిధులు, అటు అధికారుల మన్ననలు పొందిన ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని ఆరునెలల కాలంలోనే రెండు దపాలుగా జిల్లా స్థాయి ఉత్తమ అధికారిణిగా అవార్డులు అందుకున్నారు. వివాదరహితురాలుగా, ప్రజలతో మమేకమై పనిచేసే అధికారిణిగా, ఉన్నతాధికారుల ఆదేశాలను తుచ తప్పకుండా నిర్ణీతగడువులోగా అమలు చేసే ఆర్డీవోగా, ప్రభుత్వ పధకాల అమలులు అత్యంత చురుగ్గా ఉంటూ విపత్తుల సమయంలో అత్యంత అప్రమత్తంగా ఉంటూ మానవతాకోణంలో సేవలందించే ఆర్డీవోగా భూమిరెడ్డి పావని పేరుగాంచారు. అందువలనే అచిరకాలంలో ప్రప్రధమంగా ఆర్డీవో బాధ్యతలు చేపట్టి ఏడాదికూగాఅటు జిల్లా యంత్రాంగం, ఇటు ప్రజానీకం ఎంతో సంతృప్తివ్యక్తం చేస్తుండగా ఆరునెలల వ్యవధిలోనే అటు స్వాతంత్ర్యదినోత్సవం, ఇటు గణతంత్ర దినోత్సవంల సందర్భంగాఆమె జిల్లా ఉత్తమ అధికారిణిగా ఎంపికయ్యారు. గత ఆగస్టు 15వ తేదీన భారత స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ ఆర్డీవో అవార్డును రాష్ట్ర పురపాలకశాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, అప్పటి కలెక్టర్ ఓ.ఆనంద్‌ల చేతులమీదుగా, ఇటీవల గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లా చేతులమీదుగా జిల్లా ఉత్తమ అధికారిణిగా అవార్డులను అందుకున్నారు. ఆమె పిన్నవయసులోనే ఆర్డీవోగా ఎంపికై తొలిపోస్టింగ్‌గా ఏడాది క్రితం ఆత్మకూరు రెవిన్యూడివిజనల్ అధికారిణి(ఆర్‌డివో)గా బాధ్యతలు చేపట్టిన భూమిరెడ్డి పావని తమ విధుల నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం, అలసత్వం లేకుండా అంకితభావంతో, సమర్ధతతో పనిచేస్తుంటారు. ప్రజాసమస్యలపట్ల తీవ్రంగా స్పందిస్తుంటారు. నిజాయితీ, నిబద్ధత, నిరాడంబరత కలిగి సమర్ధవంతంగా తమ విధులను నిర్వహిస్తుంటారు. ప్రభుత్వ, ఉన్నతాధికారుల ఆదేశాలను శిరసావహించి సకాలంలో అమలుచేస్తుంటారు. ప్రజల సమస్యలను పరిష్కరించాలన్న తలంపు, సంకల్పంతో ఆమె పనిచేస్తుంటారు. తుఫాన్,వరదల సమయంలో అత్యంత అప్రమత్తంగా ఉంటూ అందరిని అప్రమత్తం చేస్తూ ఆమె కూడా జోరువానల్లో సైతం గ్రామాల్లో పర్యటిస్తూ తగు ఆదేశాలతో ఇబ్బందిపడుతున్న వారిని సురక్షితప్రాంతాలకు తరలింపజేయడంతోపాటు ఆమెకూడా స్వయంగా సేవలందిస్తుంటారు. అన్నింటికన్నా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పి4 పధకాన్ని రూపొందించి అమలుకు శ్రీకారం చుట్టగా దాతలను మార్గదర్శకులుగా, పేదలను బంగారుకుటుంబంగా గుర్తించి పేదలను దారిద్ర్యరేఖను దాటించాలని, వారికి ఉపాధి కల్పించాలని లక్ష్యం కాగా ఆర్డీవో పావని అత్యంత శ్రద్ధ చూపి తన పరిధిలో దాదాపు 5500మంది మార్గదర్శకులను గుర్తించి ఎంపికచేశారు. పలుపేద కుటుంబాలకు జీవనోపాధిని దాతల సహకారంతో కల్పించడంతోపాటు ఆ పేదకుటుంబాలకు ఇంటినివేశనస్థలం, ఇళ్ళు మంజూరు చేయించారు. ఇంటినిర్మాణపనులను కూడా ఆమె ఆధ్వర్యంలో ప్రారంభించారు. పి4పధకంపట్ల ఆమె చూపిన చొరవ, శ్రద్ధ, ప్రత్యేక దృష్టి గమనించిన స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కూడా ప్రశంశించారు. ఆమె ఉన్నత సేవలను అచిరకాలంలోనే గుర్తించిన జిల్లా యంత్రాంగం ఆరునెలల వ్యవధిలోనే రెండు దపాలుగా ఉత్తమ అవార్డులకు ఎంపికచేసి అందజేశారు. ఆమెకు అవార్డులు లభించడంపట్ల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఆమె ఉన్నత ఉద్యోగాలు పొందాలని, రాష్ట్ర స్థాయి అవార్డులు పొందాలని వారంతా ఆకాంక్షించారు.



మంత్రి, కలెక్టర్‌ల నుండి అవార్డు అందుకుంటున్న ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని



కలెక్టర్ హిమాన్షుశుక్లా నుండి అవార్డు స్వీకరిస్తున్న ఆర్డీఓ పావని

# జ్వాలాముఖి అమ్మవారి ఆలయానికి 5లక్షల నిధులు

**భూమిపూజలో కమిటీ, నాయకులు**



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఉత్తరబలిజవీధిలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ జ్వాలాముఖిఅమ్మవారి, విఘ్నేశ్వర, అభయాంజనేయస్వామిల ఆలయానికి ఐదు లక్షలరూపాయలు మంజూరు కాగా అబివృద్ధి పనులకు గురువారం ఆలయకమిటీ ప్రతినిధులు, వివిద పార్టీల నాయకులు పాల్గొని భూమిపూజ చేశారు. ఈ ఆలయ అభివృద్ధి గురించి ఆలయ కమిటీ ప్రతినిధులు రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా ఆయన స్పందించి తమ శాఖ ద్వారా ఐదు లక్షలరూపాయల నిధులు మంజూరు చేశారు. దాంతో ఆనిధులతో ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. నిధులు మంజూరుచేసిన మంత్రి రామనారాయణ రెడ్డికి ఆలయకమిటీ ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయం నిత్యధూపధీప నైవేద్యాలతో వెలుగొందుతూ అత్యంతగా భక్తుల విశేషాదరణ పొందుతూ కోరినకోర్కెలు తీర్చేకల్పవల్లిగా అందరూ విశ్వశిస్తుంటారు. అలాంటి ఆలయ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు కావడంతో మరింతగా అభివృద్ధి చెందనుంది. ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని, ప్రస్తుతం భూమిపూజ చేసిన పనులను వేగవంతంగా నాణ్యతా ప్రమాణాలతో సాగిస్తామని ఆలయకమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మాజీ ఉపసర్పంచ్ నలిశెట్టి తిరుపాలయ్య, జనసేన నియోజకవర్గ కన్వీనర్ నలిశెట్టి శ్రీధర్, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్, బిజెపి సీనియర్‌నాయకుడు కుడుముల సుధాకర్‌రెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షుడు మున్నా సంతోష్‌కుమార్, స్తానిక సిండికేట్ రైతుసేవాసహకారసంఘ చైర్మెన్ పరిటాల సత్యనారాయణ, హనుమాన్ శోభాయాత్ర నిర్వాహకులు ఏటూరి పుల్లారెడ్డి, జనసేన నాయకులు జమ్మల ప్రసాద్, శిరీషా, బిజెపి నాయకుడు సుసర్ల శ్రీనివాసులు, సీనియర్‌సిటిజన్స్ పెట్టే అంకయ్య, ఇంటూరు నారాయణ, జమ్మల పెంచలయ్య, గుడిమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతకు అభినందన సన్మానం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు పొందిన ఆత్మకూరు మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ సంకె కొండయ్యను గురువారం పలువురు నాయకులు సన్మానించి అబినందనలు తెలిపారు. కొండయ్య అత్యంత చిత్తశుద్ధిగా విధులు నిర్వహిస్తుంటారు. ఆయన సేవలను గుర్తించిన జిల్లా యంత్రాంగం ఇటీవల గణతంత్ర దినోత్పవం సందర్భంగా కొండయ్య జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లా చేతులమీదుగా ఉత్తమ జిల్లా అవార్డును స్వీకరించారు. దాంతో తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి, సర్వేపల్లి నియోజకవర్గ టిడిపి పరిశీలకులు దావా పెంచలరావు తదితరులు కొండయ్యను శాలువా, పుష్పగుచ్ఛంలతో ఘనంగా సన్మానించి అబినందనలు తెలిపారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని అవార్డులు స్వీకరించాలని దావా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యుటీ తహశిల్దారు స్వరూప్, రైతుసంఘ జిల్లా నాయకుడు లక్కు కృష్ణప్రసాద్, విఆర్వో చిన్నయ్య,పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ శిక్షణాతరగతుల్లో ఆత్మకూరు నేతలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర స్థాయిలో అమరావతిలో నిర్వహిస్తున్న తెలుగుదేశం శిక్షణాతరగతులకు ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, పట్టణ ప్రధానకార్యదర్శి తోడేటి వెంకటయ్య తదితరులు హాజరయ్యారు. ఈశిక్షణా తరగతుల్లో తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటి,విద్యాశాఖల మంత్రి నారాలోకేష్‌లు పార్టీలో వ్యవహరించాల్సిన తీరుగురించి దిశానిర్ధేశం చేశారని, అన్ని అంశాలను తాము నిశితంగా స్వీకరించామని, ఆమేరకు కొనసాగేలా నిర్ణయించుకున్నామని తుమ్మల చంద్రారెడ్డి పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, తదితర రాజకీయాల గురించి చర్చించామన్నారు. పార్టీ బలోపేతానికి, పటిష్టతకు తాము పట్టుదలగా కృషిచేస్తామని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను, సూపర్‌సిక్స్ హామీల అమలును ప్రజలకు ముమ్మరంగా వివరించి ప్రచారం గావిస్తామని చంద్రారెడ్డి పేర్కొన్నారు.

## ఉల్లాస్ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉల్లాస్ కార్యక్రమాన్ని సిబ్బంది సమర్ధవంతంగా నిర్వహించాలని ఎంపీడీఓ బీ.శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆయన గురువారం తన కార్యాలయంలో వెలుగు ఏపీఎం, సీసీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గుర్తించిన వయోజనులను ఆన్‌లైన్ నమోదు చేయాలన్నారు. కేంద్రానికి వచ్చిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. కేంద్రాలను సక్రమంగా నిర్వహించి లక్షా లను సాధించాలన్నారు.

# కష్టం నీది.. విజయం మనది

## గ్రూప్-2లో సత్తా చాటిన సతీష్ కుమార్ రెడ్డి

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** లక్ష్యం దిశగా అడుగులు వేస్తే విజయానికిఆకాశమే హద్దుగా ఉంటుందని నిరూపించారు వింజమూరుకు చెందిన యల్లాల సతీష్ కుమార్‌రెడ్డి. రెండు సంవత్సరాల నిరీక్షణ అనంతరం ఇటీవల విడుదలైన ఆంధ్రప్రదేశ్ గ్రూప్-2 ఫలితాల్లో డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికై తన కన్నవారి కలను నిజం చేశారు.



### అమ్మ కష్టం.. మేనత్త ప్రోత్సాహం

కొత్తూరు ప్రాంతానికి చెందిన యల్లాల కృష్ణారెడ్డి, పద్మజా దంపతుల కుమారుడైన విద్యా కుసుమం సతీష్ ఎదుగుదల వెనుక కుటుంబ సభ్యుల త్యాగం మరువలేనిది. తల్లి పడుతున్న కష్టాన్ని చూస్తూ పెరిగిన సతీష్, ఎలాగైనా ఉన్నత స్థాయికి చేరాలనే పట్టుదలతో చదివారు. అమ్మ ఆశీస్సులతో ఆమె కష్టాన్ని తీర్చాలని ఎంతో కృషి చేసి ఈ విజయాన్ని సాధించారు ఆయన విజయానికి మేనత్త వెంకట రమణమ్మ, మామ మల్లికార్జునలు వెన్నుముకగా నిలిచి నిరంతరం ప్రోత్సహించారు.

### సచివాలయ ఉద్యోగి నుండి డిప్యూటీ తహసీల్దార్ వరకు

సతీష్ కుమార్ రెడ్డి విద్యాభ్యాసం స్థానిక రవి పాఠశాలలో ప్రారంభమైంది. అనంతరం శ్రీ వివేకానంద కళాశాలలో ఇంటర్, కావలిలోని విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేశారు. గతంలో సచివాలయ ఉద్యోగాల్లో భాగంగా గుండెమడకల సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్గా సేవలందించారు. ఉద్యోగం చేస్తూనే 2023 ఏపీపీఎస్సీ నోటిఫికేషన్‌కు సిద్ధమై, నేడు డిప్యూటీ తహసీల్దార్‌గా ఘనవిజయం సాధించారు.

### ఐఏఎస్ లక్ష్యంగా ప్రయాణం

విజయం సాధించిన సందర్భంగా సతీష్ కుమార్‌రెడ్డి నేటి దినపత్రిక సూర్యతో మాట్లాడుతూ.. ప్రజా సేవే లక్ష్యంగా తను కష్టపడి ఈ విజయాన్ని సాధించానని తెలిపారు. ఎన్నో సమస్యలతో సతమతమయ్యే రైతాంగా అన్ని ఆదుకోవాలని ఉద్దేశంతో మొదటి నుండి కోరుకున్న ఈ ఉద్యోగం రావడం భగవంతుడు నాకు ఇచ్చిన అవకాశంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. తన సంతోషాన్ని తన కుటుంబ సభ్యులు బంధువులతో పంచుకున్నారు. 'కష్టపడి చదివితే ఫలితం దక్కుతుందని నమ్మాను. నా విజయానికి అమ్మ, మేనత్త, మామ, తమ్ముడు ఇచ్చిన మద్దతే కారణం. డిప్యూటీ తహసీల్దార్‌గా ప్రజాసేవ చేస్తూనే, భవిష్యత్తులో ఐఏఎస్ సాధించడమే నా తదుపరి లక్ష్యం' అని ఆశాభావం వ్యక్తం చేశారు. సతీష్ విజయం పట్ల స్థానికులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చి గ్రూప్-2 విజేతగా నిలిచిన సతీష్ కుమార్ రెడ్డి నేటి యువతకు స్ఫూర్తిదాయకం.

# అత్యంత వైభవంగా భీష్మ ఏకాదశి వేడుకలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మాగుంట లేఔట్ లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం భీష్మ ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ పర్వదినం సందర్భంగా విష్ణు ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. భీష్మ ఏకాదశి అంటేనే విష్ణు సహస్రనామ ఆవిర్భావ దినం. అందుకే భక్తులు సామూహికంగా నామస్మరణ చేస్తూ స్వామివారిని కొలిచారు. తెల్లవారుజాము నుండే ఆలయాల్లో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. భీష్మ పితామహుడు అంపశయ్యపై ఉండి ఉత్తరాయణ పుణ్యకాలంలో ప్రాణ త్యాగం చేసిన ఈ రోజున ఆయనకు తర్పణాలు సమర్పించడం ఆనవాయితీగా సాగింది. దేవాలయాలను మామిడి తోరణాలు, పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. భీష్మ ఏకాదశి సందర్భంగా గురువారం దేవస్థానం నందు సామూహిక తులసి అర్చన పూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలు తిలకించేందుకు భక్తులు విశేషంగా తరలి వచ్చి పూజలలో పాల్గొన్నారు.



# నక్ష ట్రైనింగ్ వర్క్ షాప్‌లో పాల్గొన్న కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** భారత కేంద్ర ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్ రిసోర్సెస్ ఆధ్వర్యంలో గుజరాత్ రాష్ట్రంలోని గాంధీనగర్ పట్టణంలో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న నక్ష ట్రైనింగ్ వర్క్ షాప్ శిక్షణకు నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ గురువారం హాజరయ్యారు. బీఎన్ యుగంధర్ సెంటర్ ఫర్ రూరల్ స్టడీస్ డిప్యూటీ డైరెక్టర్ రాజేష్ మీనా ఆధ్వర్యంలో జరగనున్న శిక్షణలో రాష్ట్రం నుంచి అనంతపురం, కుప్పం, ఏలూరు, గుంటూరు, మంగళగిరి, కాకినాడ, కర్నూలు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి మున్సిపల్ కమిషనర్లు పాల్గొనాలన్న ఆహ్వానం మేరకు ఆంధ్రప్రదేశ్ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సంపత్ కుమార్ నిర్దేశాల మేరకు శిక్షణకు కమిషనర్లు హాజరయ్యారు.

# కలెక్టరేట్‌లో 'స్పర్శ'లెప్రసీ అవగాహన కార్యక్రమం



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని కలెక్టరేట్ శంకరన్ హాల్ నందు స్పర్శ లెప్రసీ అవగాహన కార్యక్రమంపై జిల్లా సమన్వయ సమావేశం జాయింట్ కలెక్టర్ ఎం.వెంకటేశ్వర్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. జనవరి 30 నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు జిల్లా అంతట స్పర్శ లెప్రసీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సదరు కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసే ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆయన వివిధ శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు కుష్టు వ్యాధి లక్షణాలు, చికిత్స, నివారణ చర్యలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని తద్వారా మన దేశాన్ని కుష్టు వ్యాధి రహిత దేశంగా తీర్చడానికి ప్రతి ఒక్కరికి కృషి చేయాలని జెసి పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ వి.సుజాత మాట్లాడుతూ.. స్పర్శ లెప్రసీ అవగాహన కార్యక్రమం నిర్వహించుటకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో ప్రణాళిక రూపొందించామని, ఈ 15 రోజులలో ప్రతి గ్రామంలోని ప్రజలందరికీ లెప్రసీ వ్యాధిపై, నివారణ చర్యలపై సంపూర్ణ అవగాహన కల్పించి, ప్రజలను చైతన్యవంతులు చేయవలసిందిగా వైద్య ఆరోగ్య సిబ్బందిని డిఎంహెచ్ఓ ఆదేశించారు. ఈ కార్యక్రమం విజయవంతం అవ్వటానికి వివిధ శాఖల తమ వంతు సహాయ సహకారాలు అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. చివరగా వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి జాయింట్ కలెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు స్పర్శ లెప్రసీ అవగాహన కార్యక్రమంకు సంబంధించిన పోస్టర్లను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎల్ఎటిఓ డాక్టర్ షేక్ ఖాదర్ వలీ, డిఎన్ఎంఓ డాక్టర్ సురేంద్రబాబు, డిపిఎమ్ఓ డాక్టర్ సునీల్‌కుమార్, ఎంహెచ్ఓ డాక్టర్ కనకాద్రి, డెమో కె.కనకరత్నం, ఫిజియోథెరపీ అధికారి నర్సింహులు, విప్మా పీడీ, విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జిల్లా పరిషత్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా భీష్మ ఏకాదశి వేడుకలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని చారిత్రక పుణ్యక్షేత్రమైన శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి దేవస్థానంలో గురువారం భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆధ్యాత్మిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఉదయం స్వామివారికి శాస్త్రోక్తంగా తిరుమంజనం నిర్వహించారు. అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణల మధ్య రంగనాథునికి సుగంధ ద్రవ్యాలు, పాలు, పెరుగు, పవిత్ర జలాలతో విశేష అభిషేకాన్ని గావించారు. సాయంత్రం స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన గరుడ వాహన సేవ ఘనంగా జరిగింది. సర్వాలంకార భూషితుడైన శ్రీ రంగనాథ స్వామి గరుడ వాహనంపై అధిష్ఠించి పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల కోలాహలం, మంగళవాయిద్యాల నడుమ పేట ఉత్సవం కన్నుల పండుగగా సాగింది. ఈ విశేష కార్యక్రమాలకు కీ.శే. తంగిరాల వెంకట సుబ్బయ్య వారసులు ఉభయకర్తలుగా వ్యవహరించి స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణ వహించారు. వారితో పాటు దేవస్థాన అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# 8 ప్రధాన డ్రైన్ కాలువల ఆధునికీకరణ పనులు వేగవంతం

## ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని 12 ప్రధాన డ్రైన్ కాలువలలో 50 కోట్ల రూపాయలతో 8 కాలువల విస్తరణ, పూడికతీత, ఆధునికీకరణ పనులను చేపట్టి నిర్దేశించిన సమయంలోపు డ్రైను కాలువల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా పర్యవేక్షించనున్నామని మేయర్ రూప్ కుమార్ యాదవ్ తెలిపారు. స్థానిక 42 వ డివిజన్ వాకర్స్ రోడ్డు ధర్మరాజు స్వామి దేవస్థానం సమీపంలోని మన్సూర్ నగర్ ఆర్చ్ పక్కన ఉన్న డ్రైవ్ కాలువలో జరుగుతున్న పూడికతీత పనులను నీటిపారుదల శాఖ, నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి మేయర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ మేయర్ మాట్లాడుతూ.. పట్టణ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆలోచనలతో వర్షాకాలం సమయంలో నగరంలోని కొన్ని ప్రాంతాలు ముంపుకు గురవకుండా డ్రైను కాలువల ద్వారా వరద నీరు సాఫీగా ప్రవహించేలా కాలువలను ఆధునికీకరించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కరిముల్లా, 39వ డివిజన్ కార్పొరేటర్ నాగరాజు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.